www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 25 ఏప్రిల్ 2024
8 పేజీలు
ఏలూరు
పశ్చిమ గోదావరి

ఖర్చుపై నిఘా ఏదీ..!

- అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై కొరవడిన పర్యవేక్షణ
- ఏం పరిశీలిస్తున్నారో అంతా అయోమయం
- నామినేషన్ల సందర్భంలోనే రూ.లక్షలు, కోట్లలో ఖర్చు
- ఎంఎల్ఎ అభ్యర్థికి రూ.40 లక్షలు, ఎంపీ అభ్యర్థికి రూ.95 లక్షలు వ్యయ పరిమితి
- ఓటుకు నోటు ఇచ్చేందుకు పెద్దఎత్తున ఏర్పాట్లు
- అధికారుల ప్రకటనలు కాగితాలకే పరిమితం

'ఎన్నికల్లో పరిమితికి మించి ఖర్చు పెట్టే అవకాశం ఉన్న అభ్యర్థులపై నిరంతరం నిఘా ఉంచాలి'.. ఇవి నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకుని మాటలు.

ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనలకు మించి ఖర్చు చేస్తే అనర్హులు అవుతారు'.. ఇది మరో ఎన్నికల పరిశీలకుని హెచ్చరిక.

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ప్రస్తుత ఎన్నికల్లో అధికారులు చెబుతున్న మాటలు.. కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితం అన్నట్లు తయారయ్యాయి. పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై సరైన నిఘాగాని, అదుపు చేసే పరిస్థితిగాని ఎక్కడా మచ్చుకూ కానరావడం లేదు. ముఖ్యంగా ప్రధాన పార్టీల అభ్యర్థులు చేస్తున్న ఖర్చుకు.. ఎన్నికల సంఘం విధించిన నిబంధనలకు ఏమాత్రం పొంతన లేకుండాపోయింది. మార్చి 16న ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. దాదాపు 38 రోజులు గడిచింది. ఈకాలంలో అభ్యర్థులు చేస్తున్న ఖర్చుపై అధికారులు ఏం సేకరించారో కూడా తెలియని పరిస్థితి ఉంది. పశ్చిమ, ఏలూరు జిల్లాల్లో 14 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు చేస్తున్న ఎన్నికల ఖర్చు చూస్తే అంతా నోరెళ్లబెడుతున్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎంపీ అభ్యర్థి రూ.95 లక్షలు, ఎంఎల్ఎ అభ్యర్థి రూ.40 లక్షలు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంది. అంతకుమించి ఖర్చు చేస్తే అనర్హులుగా ప్రకటించే అధికారం ఎన్నికల కమిషన్‌కు ఉంది. ఎన్నికల సంఘం విధించిన పరిమితికి మించి ఖర్చు అభ్యర్థులు ఒక్క నామినేషన్ రోజునే చేసిన పరిస్థితి కన్పిస్తోంది. ఆచంటలో ఒక అభ్యర్థి నామినేషన్ రోజున 20 వేల మందికిపైగా భోజనాలు పెట్టిన పరిస్థితి ఉంది. ఏలూరు పార్లమెంట్‌కు నామినేషన్ వేసేందుకు వైసిపి, టిడిపి అభ్యర్థులు చేసిన ఖర్చు ఒక్క రోజే కనీసం రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకూ ఉంటుందని అంచనా. వారు, వీరు అని తేడా లేకుండా ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి కూటమికి చెందిన అభ్యర్థులు డబ్బు భారీగా ఖర్చు చేస్తున్న పరిస్థితి కళ్ల ముందే కన్పిస్తోంది. బైక్, కార్ ర్యాలీలు, జనాన్ని డబ్బులిచ్చి తరలించడం వంటివి ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు బహిరంగంగానే చేస్తున్నారు. ర్యాలీకి వచ్చిన బైక్‌లకు పెట్రోల్ ఖర్చు, నామినేషన్‌కు వచ్చినందుకు ఒక్కో వ్యక్తికి రూ.200 నుంచి రూ.400 వరకూ ఇస్తున్న పరిస్థితి యథేచ్ఛగా సాగిపోతుంది. రూ.లక్షలు విలువ చేసే బాణాసంచా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల ముందే కాలుస్తున్నారు. ప్రతిరోజూ ప్రచారంలో వందల మంది ఉంటున్నారు. వీరికి అయ్యే ఖర్చు రోజువారీగా రూ.లక్షల్లో ఉంటుందని అభ్యర్థులే చెబుతున్న పరిస్థితి. అయినప్పటికీ అధికారులకు ఇవేమీ కన్పించడం లేదు. అభ్యర్థుల ఖర్చుపై అసలు పర్యవేక్షణ అనేది ఎక్కడా మచ్చుకు కూడా కన్పించడం లేదు. అధికారులు ..6లో

పాలకొల్లులో వైసిపి అభ్యర్థి గుడాల గోపీ నామినేషన్ ర్యాలీ

నేడు నామినేషన్లకు ఆఖరి రోజు

- ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో అత్యధికం దాఖలు
- ఆరో రోజు రెండు జిల్లాల్లోనూ 76 నామినేషన్లు
- 'పశ్చిమ'లో పార్లమెంట్‌కు ఒకటి, అసెంబ్లీకి 35
- ఏలూరు జిల్లాలో పార్లమెంట్‌కు 5, అసెంబ్లీ స్థానాలకు 35

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

నామినేషన్ల ఘట్టం తుదిదశకు చేరుకుంది. 25వ తేదీ గురువారంతో నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది. ఇంకా ఒక్కరోజు మాత్రమే గడువు ఉంది. దీంతో నామినేషన్ వేయదలచిన అభ్యర్థులంతా ఈ రోజు వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థుల్లో ఒకరిద్దరు మినహా మిగిలిన వారంతా దాదాపు నామినేషన్లు వేశారు. ఈ నెల 18న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఆదివారం సెలవురోజు మినహా మిగిలిన ఆరు రోజులు నామినేషన్ల పర్వం కొనసాగింది. ఆరో రోజు బుధవారం రెండు జిల్లాల్లో 76 నామినేషన్లు దాఖలయ్యాయి. పశ్చిమగోదావరి జిల్లాలోని నరసాపురం పార్లమెంట్‌కు ఒక నామినేషన్ దాఖలవ్వగా, అసెంబ్లీకి 35 నామినేషన్లు వచ్చాయి. ఏలూరు జిల్లాలో పార్లమెంట్‌కు ఐదు నామినేషన్లు, అసెంబ్లీ స్థానాలకు 35 నామినేషన్లు దాఖలయ్యాయి.



నామినేషన్ వేస్తున్న తెల్లం రాజ్యలక్ష్మి

ధాన్యం కొనుగోళ్లపై కంట్రోల్ రూమ్

జాయింట్ కలెక్టర్ ప్రవీణ్ ఆదిత్య

ప్రజాశక్తి - భీమవరం

ధాన్యం కొనుగోళ్లలో రైతుల ఇబ్బందుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్ ఆదిత్య తెలిపారు. రైతులకు ఏమైనా ఇబ్బందులుంటే సెల్ నెంబర్: 8121676653కు ఫోన్ చేయాలని కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి ఇబ్బందుల్లేకుండా చూసేందుకు కలెక్టరేట్‌లోనే ఈ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రైతులు ఫోన్ చేసి ధాన్యం కొనుగోలు, గోనె సంచుల ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయవచ్చునని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న రెవెన్యూ అధికారి ఉదయ భాస్కరరావు

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

డిఆర్ఒ ఉదయ భాస్కర్‌రావు

ప్రజాశక్తి - భీమవరం

అర్హులైన ప్రతిఒక్కరూ పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు తెలిపారు. స్థానిక కలెక్టరేట్లో బుధవారం పోస్టల్ బ్యాలెట్ నమోదుపై వివిధ శాఖల అధికారులతో ఉదయ భాస్కర్ సమీక్షించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని లక్ష్యంగా ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్‌కు విస్తృత చర్యలు చేపట్టిందన్నారు. వివిధ శాఖల్లో పని చేస్తూ మే 13న ఓటు వేయడానికి వీలుకాని ప్రతిఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా నమోదు చేసుకుని మే 6, 7, 8 తేదీల్లో ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టామన్నారు. 85 ఏళ్ల వయస్సు దాటిన వారు, 40 శాతం వికలాంగత్వం కలిగిన వారు హోమ్ ఓటింగ్‌కు అర్హులని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 1,133 మంది హోమ్ ఓటింగ్‌కు నమోదు చేసుకున్నారని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి జిసిహెచ్.ప్రభాకర్, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు, ఆర్‌టిసి ఎఒ గీతావాణి, ఎక్సైజ్, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉండిలో రెండుసార్లు స్వతంత్రులదే విజయం

మధ్యపేజీల్లో..

నోటా 20 శాతం దాటితే ఎన్నిక రద్దు

తెలంగాణ ఇంటర్‌లో జిల్లా విద్యార్థి ప్రతిభ

6లో..

కలలను చిదిమేసిన రోడ్డు ప్రమాదం

- నెల్లూరు జిల్లాలో ముగ్గురు జిల్లా వాసుల మృతి
- ఏలూరు, కొయ్యలగూడెంల్లో విషాదఛాయలు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్, కొయ్యలగూడెం

'కొంతకాలం క్రితం రోల్డ్‌గోల్డ్ నగల దుకాణం ప్రారంభించారు. అమ్మకాలు బాగుండటంతో మరో దుకాణం ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. ఆ దుకాణంలో విక్రయానికి పెట్టేందుకు అవసరమైన రోల్డ్‌గోల్డ్ నగలు కొనేందుకు చెన్నయ్ వెళ్లొస్తుండగా చోటుచేసుకున్న ప్రమాదం వారి కలలను కల్లలు చేస్తూ ప్రాణాలను బలిగొంది. ఈ ప్రమాదంలో కొయ్యలగూడెం, ఏలూరుల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఏలూరులోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన ఎర్రబత్తుల సిరి (34) ట్రాన్స్‌జెండర్, కొయ్యలగూడెం ప్రాంతానికి చెందిన కళ్యాణి (28) ఇరువురు కొంతకాలంగా సహజీవనం చేస్తున్నారు. వీరు కొంతకాలం క్రితం కొయ్యలగూడెంలో ఒక రోల్డ్‌గోల్డ్ నగల దుకాణం ప్రారంభించారు. వాటి అమ్మకాలు బాగుండటంతో తాజాగా కన్నాపురం రోడ్డులో మరో దుకాణం ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. దానిలోకి అవసరమైన నగలు కొనుగోలు చేసేందుకు కళ్యాణి, సిరి ఇద్దరూ చెన్నయ్ బయల్దేరారు. ఇదే సమయంలో వైఎస్ఆర్ కాలనీలో సిరి నివాసముంటున్న ఇంటి పక్కనే నివాసం ఉంటూ కూలి పనులు చేసుకునే వంగల కుమార్ (47), వంగల కుమారి (35)లను వీరు ..6లో

మృతులు కళ్యాణి, సిరి (ఫైల్‌ఫోటో)

పాడి పశువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

పశుసంవర్ధక శాఖ ఏలూరు ఉప సంచాలకులు గోవిందరాజు

ప్రజాశక్తి - భీమడోలు

పాడి రైతులు వేసవిని దృష్టిలో ఉంచుకుని పశువుల సంరక్షణకు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని, అవసరం మేరకు పశువైద్యుల సహాయ, సహకారాలు తీసుకోవాలని, వారిచ్చే సూచనలు పాటించాలని పశు సంవర్ధక శాఖ ఏలూరు ఉప సంచాలకులు టి.గోవిందరాజు కోరారు. భీమడోలు ప్రాంతీయ పశు వైద్యశాలకు చెందిన పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఇక్కుర్తి సాయిరమేష్ ఆధ్వర్యంలో ప్రాంతీయ పశువైద్యశాల వేదికగా బుధవారం ప్రాంతీయ పశు వైద్య సేవ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన పశు వైద్యులు, సిబ్బందిని ఉగాది వేడుకల్లో భాగంగా సన్మానించారు. నూరు శాతం లక్ష్యాలను పూర్తి చేసుకున్న వీరితో పాటు, వారి వారి పరిధిలో ఉత్తమ సేవలందించిన గ్రామ సచివాలయ పశువైద్య సహాయకులు, గోపాలమిత్రలను కూడా సన్మానించారు. ప్రశంసాపత్రాలు, మెమెంటోలను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప సంచాలకులతో పాటు, అతిథులుగా జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జేసుదాసు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప సంచాలకులు మాట్లాడుతూ పాడి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వివిధ వ్యాధి నిరోధక వ్యాక్సిన్లను ఉచితంగా అందిస్తుందని, వాటి సహకారంతో పశువులను ఆరోగ్యకరమైన వాతావరణంలో పెంచాలని సూచించారు. ఇదే క్రమంలో పశువులతో పాటు, గొర్రెలు, మేకలు ఇతర జంతువులకు అవసరమైన వ్యాధి నిరోధక వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. సాధారణంగా వేసవిలో పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. ఈ మేరకు పాడి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు పశు వైద్య సిబ్బంది అందిస్తారన్నారు. పశువులను నీడలో కట్టడంతో పాటు మంచినీటి సౌకర్యాన్ని అందుబాటులో ఉంచాలన్నారు. పశువులకు వడదెబ్బ తగలకుండా చూసేందుకు వాటిని ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నీడగా ఉండే ప్రాంతాల్లో ఉంచాలని కోరారు. భీమడోలు ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఇక్కుర్తి సాయిరమేష్ మాట్లాడుతూ తన సబ్ డివిజన్ పరిధిలోని సిబ్బంది పశువులకు, ఇతర జంతువులకు అవసరమైన అన్ని రకాల సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. భీమడోలు కేంద్రంగా ప్రాంతీయ పశువైద్య లేబరేటరీ అందుబాటులో ఉందన్నారు. దూర ప్రాంతాల్లో ఉండే పశువులకు సైతం వైద్య సేవలందించేందుకు అంబులెన్స్ సౌకర్యం ఉన్నట్లు తెలిపారు. సిబ్బంది పశు సంరక్షక శాఖ ఉప సంచాలకుల ఆదేశాలు, సలహాలు, సూచనలు పాటించి వైద్య సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూళ్ల పశు వైద్యులు హరికృష్ణ పాల్గొన్నారు.

ఉగాది పురస్కారాలు అందిస్తున్న గోవిందరాజు, సాయిరమేష్

ఇండియా వేదికను గెలిపించాలి

కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి హరికుమార్‌రాజు

ప్రజాశక్తి - నిడమర్రు

మండలంలోని భువనపల్లి, ఎనికేపల్లి, అడవికొలను గ్రామాల్లో కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి పాతపాటి హరికుమార్‌రాజు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనతో పాటు ఇండియా వేదిక అభ్యర్థులందరికీ గెలిపించాలని కోరారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తున్న బిజెపిని వచ్చే ఎన్నికల్లో ఓడించాలన్నారు. మతతత్వాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి విధానాలను బలపరుస్తున్న వైసిపి, టిడిపిలను ఓడించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించి దేశాన్ని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గవర సత్యనారాయణ, లావేటి చంద్రరావు, మేడిశెట్టి పెంటారావు పాల్గొన్నారు.

ప్రచారంలో హరికుమార్‌రాజు

ధాన్యం కొనుగోలులో సమస్యలు పరిష్కరించండి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరించాలని, ధాన్యం పట్టుబడికి నాణ్యమైన గోనెసంచులు అందించాలని, తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఏలూరు పవర్‌పేట అన్నే భవనంలో ధాన్యం కొనుగోలు సమస్యలపై బుధవారం ఆయన మాట్లాడారు. రబీ ధాన్యం అమ్ముకోవడానికి అన్నదాతలు అష్టకష్టాలు పడాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం రవాణాకు తగినన్ని వాహనాలు ఏర్పాటు చేయకపోవడంతో సొంత డబ్బులతో రైతులు వాహనాలు ఏర్పాటు చేసుకోవాల్సి వస్తోందన్నారు. రైతులకు మాత్రం రవాణా సొమ్ములు చెల్లించడం లేదన్నారు. చినిగిన గోనెసంచులతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నాణ్యమైన గోనెసంచులు అందించాలని డిమాండ్ చేశారు. భూ యజమానులు అందుబాటులో లేకపోవడంతో వేలిముద్రలు వేసే అవకాశం ఎఫ్‌టిఒ జనరేట్ కాకపోవడంతో కౌలు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. దళారులకు అమ్ముకుని కౌలు రైతులు నష్టపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ధాన్యం కొనుగోలు సమస్యలు వెంటనే పరిష్కరించి రైతాంగాన్ని ఆదుకోవాలని, లేకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు జి.రాజా, పలువురు రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ముసునూరు

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను బుధవారం ముసునూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ చాగంటి పద్మావతిదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఎస్.శ్రీనివాసరావు, ఎంపిడిఒ ఆఫీస్ ఎఒ కూచిపూడి సాయిరాం, జూనియర్ అసిస్టెంట్ సన్నీరాజన్, పంచాయతీ కార్యదర్శులు ఆరేపల్లి వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మళ్లీ వచ్చేది వైసిపి ప్రభుత్వమే : డిఎన్ఆర్ కోడలు స్వాతి

ప్రజాశక్తి - ముదినేపల్లి

రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకొచ్చేది వైసిపి ప్రభుత్వమేనని కైకలూరు ఎంఎల్ఎ డిఎన్ఆర్ కోడలు దూలం స్వాతి అన్నారు. మండలంలోని దాకారం గ్రామంలో వైసిపి శ్రేణులతో కలిసి ఆమె బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ వైసిపి ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్‌ను, ఎంఎల్ఎ అభ్యర్థి దూలం నాగేశ్వరరావులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, జెడ్‌పిటిసి సభ్యులు ఈడే వెంకటేశ్వరమ్మ, గంటా సంధ్య, వైస్ ఎంపిపిలు సిహెచ్.సునీత, రాచూరి రాధ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మలేరియాపై అవగాహన అవసరం

డిఎంహెచ్ఒ శర్మిష్ఠ

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

మలేరియా జ్వరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, అప్పుడే మలేరియా రహిత సమాజాన్ని స్థాపించుకోవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని డాక్టర్ ఎస్.శర్మిష్ఠ సూచించారు. 25వ తేదీన జరగబోయే ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా డిఎంహెచ్ఒ ఛాంబర్‌లో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో మలేరియా జ్వరాలు చాలావరకు తగ్గుముఖం పట్టాయని, గతేడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు 40 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు 13 మలేరియా కేసులు మాత్రమే నమోదయ్యాయన్నారు. త్వరలో దోమ తెరలు అందిస్తామని, వైద్య సిబ్బంది మలేరియా జ్వరాల పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. వేసవికాలంలో ప్రజలు ఎండలో తిరగరాదన్నారు. ఎక్కువగా కొబ్బరి బొండాలు, బార్లీ, గ్లూకోస్, ఒఆర్‌ఎస్ ద్రావణం, గంజి, పల్చని తేనీరు తాగాలని, కాటన్ దుస్తులు, టోపీ ధరించాలని చెప్పారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ జె.సురేష్ మాట్లాడుతూ జిల్లాలో మలేరియా డెంగీ కిట్లు, మలేరియా మందులు, దోమల నివారణ మందులు మలాథియన్ పైరిత్రం, ఎబెట్ ఇతర మందులు సిద్ధంగా ఉన్నాయని, మలేరియా జ్వరాలు తగ్గించుకోవడానికి తగిన ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు, పి.శ్రీనివాస్, రామరాజు, రవికుమార్, నాగరత్నం, హెల్త్ సూపర్‌వైజర్ నాగమల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ రమేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

మేడే విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కార్మికవర్గ ఐక్యతను, శ్రామికశక్తి సత్తాను చాటిచెప్పే విధంగా మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు పిలుపు ఇచ్చారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు నగర ఆఫీస్ బేరర్ల సమావేశం స్థానిక శ్రీకాశీ విశ్వేశ్వర కళ్యాణ మండపంలో నగర యూనియన్ అధ్యక్షులు యలగాడ దుర్గారావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భజంత్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న రోజుల్లో వచ్చిన మేడే సందర్భంగా కార్మికుల హక్కులను, వారి డిమాండ్లను అభ్యర్థుల దృష్టికి తీసుకెళ్లడానికి వీలుగా, కార్మిక సంఘటిత శక్తిని చాటిచెప్పే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో వై.శివకుమార్, బంగారు దుర్గాప్రసాద్, సిహెచ్.మోసెస్, కాకాని సుబ్బారావు, గోవాడ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

27న స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు

ప్రజాశక్తి - కలిదిండి

ఈ నెల 27వ తేదీన అప్పా డెమొక్రటిక్ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద స్కూల్‌లో స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించనున్నట్లు అప్పా డెమొక్రటిక్ జిల్లా గౌరవాధ్యక్షులు చెన్నంశెట్టి కృష్ణ తెలిపారు. ప్రొఫెసర్ ఆర్.ఒ.ఎల్.శర్మ నైపుణ్యాభివృద్ధిపై సలహాలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కృష్ణ కోరారు.

నేడు సృజన నామినేషన్

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

కాంగ్రెస్ పోలవరం ఎంఎల్ఎ అభ్యర్థిగా ఈ నెల 25వ తేదీ గురువారం తాను నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు ఇండియా వేదిక అభ్యర్థి దువ్వెల సృజన బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు బుట్టాయగూడెం మండల కేంద్రం నుంచి ర్యాలీ బయలు దేరుతుందని 11 గంటలకు కెఆర్.పురం ఐటిడిఎ వద్ద నామినేషన్ దాఖలు చేస్తానని తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, సిపిఐ, సిపిఎం కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పెద్దఎత్తున తరలిరావాలని ఆమె కోరారు. నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

15వ వార్డులో వైసిపి శ్రేణుల ప్రచారం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

స్థానిక 15వ వార్డులో వైసిపి పట్టణ అధ్యక్షులు చిటికెల అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి వైసిపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను, చింతలపూడి ఎంఎల్ఎ అభ్యర్థి కంభం విజయరాజులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, పోలవరం నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాధరావు, వైస్ ఛైర్మన్లు కంచర్ల వాసవి, ముప్పిడి వీరాంజనేయులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - ముసునూరు

రానున్న ఎన్నికల్లో అధికారంలోకొచ్చేది టిడిపి కూటమి ప్రభుత్వమేనని ఆ పార్టీ నూజివీడు ఎంఎల్ఎ అభ్యర్థి కొలుసు పార్థసారధి అన్నారు. మండలంలోని చెక్కపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, 20 కుటుంబాల ఎస్‌సి, బిసి గ్రామ ప్రజలు కొలుసు పార్థసారధి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. రైతుల, ప్రజా సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించడంతో పాటు గ్రామాలాభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేనలో చేరిక

టి.నరసాపురం :పోలవరంలో చిర్రి బాలరాజు విజయం ఖాయమని జనసేన నాయకులు, డిసిసిబి మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు అన్నారు. మండలంలోని మధ్యాహ్నపువారిగూడెంలో వివిధ పార్టీలకు చెందిన 200 మంది బుధవారం జనసేన పార్టీలో చేరారు. వారికి డిసిసిబి మాజీ ఛైర్మన్ రాంబాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మధ్యాహ్నపువారిగూడెం, తిరుమలదేవిపేట, వెంకటాపురం, గండిగూడెం, అప్పలరాజుగూడెం, పుట్రేపు గ్రామాల నుంచి జనసేన పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండలాధ్యక్షుడు అడపా నాగరాజు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ, ఆచంట సూర్యనారాయణ, బాబి, మెతుకుమిల్లి గోపాలరావు, రామలింగేశ్వరరావు, బాలాజీ, ఘంటా సతీష్ పాల్గొన్నారు.

ముఖ్య వార్తలు

గురువారం 25 ఏప్రిల్ 2024

రాయల్ ఓక్ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పట్టణంలోని విస్సాకోడేరు వంతెన వద్ద జియో పెట్రోల్ బంకును ఆనుకుని నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ ఓక్ షోరూమ్‌ను శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, విప్, ఎంఎల్‌సి గ్రంధి శ్రీనివాస్, మాజీ ఎంఎల్‌ఎ పులపర్తి అంజిబాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాయల్ ఓక్ మేనేజింగ్ డైరెక్టర్ మదన్ సుబ్రహ్మణ్యం, ఫ్రాంచైజ్ హెడ్ కిరణ్ ఛబ్రియా, స్టేట్ హెడ్ ఆంధ్ర, తెలంగాణ అంగర నాగేంద్ర బాబు, హెడ్ విఎం, ఎన్ఎస్ఓ తమ్మయ్య కోటేర, ఫ్రాంచైజ్ మేనేజర్ రాజేష్ పాల్గొన్నారు.

'వైసిపిని చిత్తుగా ఓడించాలి'

ప్రజాశక్తి - పెనుమంట్ర

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను, పెన్షనర్లను, సామాన్య ప్రజానీకాన్ని తీవ్రంగా వంచించిన వైసిపి ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించాలని అఖిలభారత రాష్ట్ర పెన్షనర్ల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి జి.పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. మండలంలోని పొలమూరులో చంద్రబాబు గెలుపు పెన్షనర్ల పిలుపు కరపత్రాన్ని టిడిపి ఆచంట ఎంఎల్‌ఎ అభ్యర్థి పితాని సత్యనారాయణ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు, టిడిపి నాయకులు బుంగ సారధి, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు చౌదరి, ఎపి సచివాలయం సంఘం మాజీ అధ్యక్షులు పి.గురవయ్య, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.సుభాష్ చంద్రబోస్, రిటైర్డ్ ఉపాధ్యాయ ఎంప్లాయిస్ సంఘ ప్రతినిధి పిల్లి పెద్దరాజు పాల్గొన్నారు.

తణుకులో కారుమూరి కుమార్తె, కోడలు ప్రచారం

ప్రజాశక్తి - తణుకు రూరల్

సిఎం జగన్ రాష్ట్రంలో పేదలకు అందించిన సంక్షేమం చరిత్రలో నిలుస్తుందని మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు కుమార్తె దీపిక, కోడలు కీర్తి అన్నారు. స్థానిక 21వ వార్డులో వారు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి ఆలోచన చేయని విధంగా సంక్షేమాన్ని, పేద వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. జగనన్నకు అండగా నిలబడాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను, ఎంఎల్‌ఎ అభ్యర్థి కారుమూరి వెంకటేనాగేశ్వరరావును గెలిపించాలన్నారు.

మొగల్తూరులో నాయకర్ ప్రచారం

ప్రజాశక్తి - మొగల్తూరు

ప్రజల కోసం పాటుపడే టిడిపి, జనసేన అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని మాజీ ఎంఎల్‌ఎ బందారు మాధవనాయుడు కోరారు. జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్‌తో కలిసి మాధవ నాయుడు బుధవారం మొగల్తూరులో ఎన్నికల ప్రచారాన్ని చేశారు. ఈ సందర్భం గా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నికల మేనిఫెస్టోని, ప్రజలకు అందించే వాటిని వివరించారు.

చినరామచంద్రపురంలో ధర్మరాజు ప్రచారం

ప్రజాశక్తి - గణపవరం

జనసేన ఉంగుటూరు ఎంఎల్‌ఎ అభ్యర్థి పచ్చమట్ల ధర్మరాజు బుధవారం గణపవరం పంచాయతీ పరిధిలోని చిన రామచంద్రపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లిగాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా

టిడిపి ఉండి ఎంఎల్‌ఎ అభ్యర్థి రఘురామకృష్ణంరాజు

ప్రచారంలో రఘురామకృష్ణంరాజు, మంతెన రామరాజు

ప్రజాశక్తి - ఉండి

ఉండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ మరింత అభివృద్ధి చేస్తానని టిడిపి ఉండి ఎంఎల్‌ఎ అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. మండలంలోని కలిగొట్ల, ఆరేడు, ఉప్పులూరు గ్రామాల్లో టిడిపి మండలాధ్యక్షులు కరిమెరక నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌ఎ మంతెన రామరాజు, జనసేన ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు మాట్లాడారు. ఉండి నియోజకవర్గంలో ఎటువంటి గ్రూపులు లేవని, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు కనుమూరి రఘురామకృష్ణంరాజు విజయానికి కృషి చేస్తామని చెప్పారు. రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ వైసిపి అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, వైసిపి చేసిన అవినీతిని ప్రశ్నిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించడం వల్లే తనను అన్యాయంగా అరెస్టు చేసి కిరాతకంగా పోలీసులతో కొట్టించారన్నారు. 175 నియోజకవర్గాల్లోను కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

6వ రోజు 36 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియ బుధవారం నాటికి ఆరో రోజుకు చేరుకుంది. దీనిలో భాగంగా నరసాపురం ఎంపీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా ఆనంద్ చందూలాల్ జాస్తి నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్‌కు నామినేషన్ పత్రాలు అందించారు. పార్లమెంటు స్థానానికి ఇప్పటివరకు 15 మంది అభ్యర్థులు 21 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు సుమిత్ కుమార్ తెలిపారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బుధవారం 35 మంది అభ్యర్థులు 41 సెట్లు నామినేషన్లను దాఖలు చేశారు. ఆచంట నియోజవర్గంలో నలుగురు అభ్యర్థులు ఐదు సెట్లు, పాలకొల్లు నియోజకవర్గంలో ఆరుగురు ఎనిమిది సెట్లు, నరసాపురం నియోజకవర్గంలో ఐదుగురు ఏడు సెట్లు, భీమవరం నియోజకవర్గంలో ఒకరు రెండు సెట్లు, ఉండి నియోజకవర్గంలో తొమ్మిది మంది తొమ్మిది సెట్లు, తణుకు నియోజకవర్గంలో ఐదుగురు ఐదు సెట్లు, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఐదుగురు అభ్యర్థులు ఐదు సెట్లు నామినేషన్లను దాఖలు చేశారు.

9 నామినేషన్లు దాఖలు

ఉండి : నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఆరో రోజు తొమ్మిది నామినేషన్లు దాఖలు అయినట్లు ఉండి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య తెలిపారు. ఉండి తహశీల్దారు కార్యాలయం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఛాంబర్‌లో ఉండి అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి ఆరో రోజు తొమ్మిది మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని తెలిపారు.

అత్యాచారయత్నం కేసులో నిందితుడికి కారాగార శిక్ష

ప్రజాశక్తి - వీరవాసరం

వీరవాసరం పోలీస్‌స్టేషన్ పరిధిలో బలుసుగొయ్యిపాలెంలో 2017లో నమోదైన అత్యాచారయత్నం కేసుకు సంబంధించి నిందితుడికి ఐదున్నరేళ్ల కారాగార శిక్ష పడింది. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... బలుసులగొయ్యిపాలేనికి చెందిన దొంగ రమేష్ అదే గ్రామానికి చెందిన ఒక వివాహితపై 2017లో అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు రమేష్‌పై అప్పటి ఎస్ఐ ఎన్.శ్రీనివాసరావు కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు. నేరం రుజువు కావడంతో ఏలూరు ఐదో అదనపు, మహిళ న్యాయమూర్తి జి.రాజేశ్వరి నిందితుడు రమేష్‌కు ఐదున్నరేళ్ల కారాగార శిక్షతో పాటు రూ.1500 జరిమానా విధించారు.

కుయుక్తులకు పాల్పడుతున్న వైసిపి : పితాని

ప్రజాశక్తి - ఆచంట

కరపత్రాలను పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండగా అధికార పార్టీ వైసిపి కుయుక్తులకు పాల్పడుతుందని టిడిపి మండలాధ్యక్షులు కేతా మీరయ్య విమర్శించారు. మండల కేంద్రం ఆచంట గ్రామంలో టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి పితాని సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు బుధవారం ఇంటింటికీ ఎన్నికల ప్రచార పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పితాని సత్యనారాయణను గెలిపించాలని కోరారు. పితాని సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందన్నారు. ప్రజల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా పార్టీలకు అతీతంగా ఇవ్వాల్సిన సంక్షేమ పథకాలను వైసిపి తమ పార్టీ వారికే అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు నెక్కంటి ప్రభాకరరావు, చిలుకూరి సీతారాం, కేత మురళి, తమ్మినీడి ప్రసాద్, బీరా తిరుపతమ్మ, మన్నె విజయ రాధిక, చిలుకూరి సత్యవతి, జవ్వాది బాలాజీ శ్రీనివాస్, శేఖర్, దమ్మ రాంబాబు, దివ్య పాల్గొన్నారు.

విద్యారంగానికి నరసింహారావు సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి - వీరవాసరం

నరసింహారావు దంపతులను సత్కరిస్తున్న సిబ్బంది

విద్యారంగానికి ఊసల నరసింహారావు చేసిన సేవలు ఎనలేనివని భీమవరం డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి డి.శ్రీరామ్ అన్నారు. స్థానిక ఎంఆర్‌కె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోషల్ స్టడీస్ ఉపాధ్యాయుడు ఊసల నరసింహారావు ఉద్యోగ విరమణ సత్కార సభలో పాల్గొని నరసింహారావును సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జుత్తిగ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ ఎన్.సత్యనారాయణ, ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయిశ్రీనివాస్, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ముక్కు సత్యనారాయణ, యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయరామరాజు, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని నరసింహారావును సత్కరించి వారి సేవలను కొనియాడారు. అనంతరం పాఠశాల సిబ్బంది నరసింహారావు దంపతులను శాలువ, మెమెంటో, సన్మాన పత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ సబ్జెక్టు ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేసే ఇటీవల బదిలీపై కైకలూరు వెళ్లిన నేహా మహమ్మద్‌ను సత్కరించారు.

నేరాలు - ఘోరాలు

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఓ ఇంట్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో చెలరేగిన మంటలను ఫైర్ సిబ్బంది అదుపులోకి తీసుకురావడంతో ప్రమాదం తప్పింది. స్థానిక పవర్‌పేటలోని కంకణల వారి వీధిలో కృష్ణమూర్తికి చెందిన ఇంట్లో బుధవారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. విద్యుత్ మీటర్, వైరింగ్ మొత్తం కాలిపోయాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

నాటుసారా తయారీదారునిపై కేసు

ప్రజాశక్తి - టి.నరసాపురం

నాటుసారా తయారు చేస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ డి.దుర్గామహేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని బంధంచర్ల గ్రామ శివార్లలో నాటుసారా తయారు చేస్తున్నారనే సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో నిర్వాహకుల నుంచి 30 లీటర్ల నాటు సారా, సారా తయారీకి ఉపయోగించే సామగ్రిని స్వాధీనం చేసుకుని, బెల్లపు ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నూజివీడు రూరల్ :మండలంలోని రావిచర్ల గ్రామానికి చెందిన వేల్పుల నరేష్‌కు, ఆయన భార్యకు మధ్య వివాదాల నేపథ్యంలో మనస్తాపానికి గురైన నరేష్ బుధవారం ఇంటి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు నరేష్‌ను నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

యువతి అదృశ్యంపై కేసు

టి.నరసాపురం : యువతి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని బొర్రంపాలెం గ్రామానికి చెందిన యువతి ఇంటర్ పూర్తి చేసి ప్రస్తుతం ఇంటి దగ్గరే ఉంటుంది. ఆమె ఎప్పటి మాదిరిగానే ఈ నెల 22వ తేదీన రాత్రి భోజనాల అనంతరం పడుకుంది. మరుసటి ఉదయం సుమారు ఐదు గంటల సమయం నుంచి కనిపించడం లేదు. చుట్టుపక్కల బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ తెలియలేదు. తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

In the Court of the IVth Additional Junior Civil Judge (Excise), Eluru

O.S. 474/2022

Between:

Branch Manager, Bank of Baroda, Eluru ...*Plaintiff*

AND

Pagadala Krishna Swetha and 3 Others ...*Defendants*

D-1: Pagadala Krishna Swetha, D/o. Murali Krishna, D.No. 70320, Prasanth Nagar, Nuzivid.

D-2: Pagadala Murali Krishna, S/o. Rama Mohana Rao, D.No. 7-320, Prasanth Nagar, Nuzvid.

D-3: Pagadala Jhansi Rani, W/o. Murali Krishna, D.No. 7-320, Prasanth Nagar, Nuzvid.

D-4: Vydadi Jyothi Sree, W/o. Komala Sreeram, D.No. 117, Samatha Nagar, Nuzvid.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసు పంపిన అమలు జరగుటలేదు. కావున D1 to D4 అయిన మీకు పేపరు ప్రకటన ద్వారా అమలుకు ఉత్తర్వులు ఇచ్చినారు. సదరు వాయిదా తేది 10-5-2024న ఉదయం పై కోర్టు వారి ఎదుట మీరు గాని, మీ అడ్వకేటు గారి ద్వారా గాని హాజరు కాగలరు. లేని ఎడల దావా మీ పరోక్షంగా విచారించబడును.

(పై కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

KANALA RAMAKRISHNA RAO

Eluru Advocate, Eluru

Dt. 23-04-2024 Cell: 8919463189

జనసేన భీమవరం అభ్యర్థి అంజిబాబు నామినేషన్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

'మీరే నా సైన్యం.. మీరే నా ధైర్యం.. మీ ఆశీర్వచనాలే నా గెలుపునకు అడుగులని' మాజీ ఎంఎల్ఎ, జనసేన భీమవరం ఎంఎల్ఎ అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. బుధవారం ఉండి రోడ్డులోని కోస్టల్ సిటీ సెంటర్ (మల్టీప్లెక్స్) నుంచి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్లి అంజిబాబు నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం నియోజవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని, పదేళ్ల పాలనలో ఎంఎల్ఎగా భీమవరాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, బిజెపి ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఎ మంతెన రామరాజు మాట్లాడుతూ గ్లాస్, కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, పట్టణాధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్, వి.రామకృష్ణ పాల్గొన్నారు.

నామినేషన్ వేస్తున్న అంజిబాబు

కాంగ్రెస్ నరసాపురం అభ్యర్థిగా బుజ్జి నామినేషన్

ప్రజాశక్తి - నరసాపురం

కాంగ్రెస నరసాపురం నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి కానూరి ఉదయ భాస్కర కృష్ణ ప్రసాద్ (బుజ్జి) బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత నందమూరి కాలనీ నుంచి ప్రారంభమై గాంధీ బొమ్మ సెంటర్, మెయిన్ రోడ్డు చేరుకుని అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. సిపిఎం నాయకులు, కార్యకర్తలు కలిసి సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని ఆర్‌ఒ ఎంఎ అంబరీష్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కవురు పెద్దిరాజు, ముచ్చర్ల త్రిమూర్తులు, పొన్నాడ రాము, సిపిఐ నాయకులు నెక్కంటి సుబ్బారావు, ఆరేటి మృత్యుంజయ, మోకా చిన శ్రీను, సాధనాల చిన్న పాల్గొన్నారు.

నామినేషన్ వేసేందుకు వెళ్తున్న బుజ్జి

నరసాపురం స్వతంత్ర అభ్యర్థిగా రమేష్ నాయుడు

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా కంచన రమేష్ నాయుడు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా పట్టణంలోని శ్రీహరిపేట నుంచి అభిమానులతో కలిసి ర్యాలీగా బయలు దేరారు. అనంతరం అంబేద్కర్ సెంటర్, మొగల్తూరు రోడ్డు మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని ఆర్‌ఒ ఎంఎ అంబరీష్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, తాను గెలిచిన తర్వాత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. త్వరలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తానని తెలిపారు.

నామినేషన్ వేసేందుకు వెళ్తున్న రమేష్ నాయుడు

వైసిపి పోలవరం అభ్యర్థిగా రాజ్యలక్ష్మి నామినేషన్

బుట్టాయగూడెం: వైసిపి పోలవరం నియోజకవర్గ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి నామినేషన్ కార్యక్రమానికి జనం భారీగా తరలివచ్చారు. బుధవారం ఎంఎల్ఎ తెల్లం బాలరాజు రాజ్యలక్ష్మి దంపతులు వైసిపి ఏలూరు ఎంపీ అభ్యర్థి సునీల్ యాదవ్, నాయకులు జెట్టి గురునాధరావుతో కలిసి కెఆర్‌పురం ఐటిడిఎలో రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి నామినేషన్ వేయడానికి ర్యాలీగా వెళ్లారు. ఏలేరుపాడు, కుక్కునూరు, టి.నరసాపురం, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, కొయ్యలగూడెం, పోలవరం మండలాల నుంచి అధిక సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి బాలరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు సేవ చేసుకునే అదృష్టం తమ కుటుంబానికి కలిగిందన్నారు. నామినేషన్ పత్రాలను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం.సూర్య తేజకు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవరంగ కాంగ్రెస్ ఉంగుటూరు అభ్యర్థిగా ధర్మారాజు

ఉంగుటూరు: నవరంగ కాంగ్రెస్ ఉంగుటూరు ఎంఎల్ఎ అభ్యర్థిగా పొట్ల ధర్మరాజు బుధవారం నామినేషన్‌దాఖలు చేశారు. తహశీల్దారు కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఖాజావలీకి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఆయన వెంట మలకలపల్లి శివ నాగ ప్రసాద్ తదితరులు ఉన్నారు. ఈరోజు నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయని, ఇప్పటి వరకూ మొత్తం 15 నామినేషన్లు వచ్చినట్లు ఆర్‌ఒ తెలిపారు.

చంద్రబాబు చేతుల మీదుగా బి ఫారం అందుకుంటున్న చింతమనేని

బి-ఫారం అందుకున్న చింతమనేని

ప్రజాశక్తి - ఏలూరు

దెందులూరు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా చింతమనేని ప్రభాకర్ ఎట్టకేలకు ఆ పార్టీ అధినేత చంద్రబాబు చేతుల మీదుగా బిఫామ్ అందుకున్నారు. శ్రీకాకుళం పర్యటనలో ఉన్న చంద్రబాబును చింతమనేని అక్కడే కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు చింతమనేనికి బిఫామ్ అందజేశారు. దీంతో దెందులూరు సీటుపై నెలకొన్న అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి.

బిసివై అభ్యర్థి నామినేషన్

ప్రజాశక్తి - నరసాపురం

భారత చైతన్య యువజన పార్టీ నరసాపురం నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థిగా ఆకుల వెంకటస్వామి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత పాత బజార్ నుంచి అభిమానులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా సబ్‌కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ వేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తనను ఎంఎల్ఎగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ఆచంటలో రెండు నామినేషన్లు

ప్రజాశక్తి - ఆచంట

జై భీమ్‌రావ్ భారత్ పార్టీ ఆచంట నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థిగా కాకి శ్యామ్‌కుమార్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడుకు అందజేశారు. జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ అభ్యర్థిగా అల్లాడి సూర్య భాస్కరరావు నామినేషన్ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి బుధవారం అందజేశారు.

ఐదు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - ఆచంట

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఆచంట నియోజవర్గానికి ఐదు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు తెలిపారు. టిడిపి కూటమికి సంబంధించి పితాని సత్యనారాయణ ఒక సెట్టు, పితాని వెంకట సురేష్ రెండు సెట్లు, కాకి శ్యామ్ కుమార్, అల్లాడి సూర్యభాస్కరరావు నామినేషన్ పత్రాలను అందజేసినట్లు తెలిపారు.

బిజెపి అభ్యర్థి నామినేషన్

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

బిఎస్‌పి నూజివీడు నియోజకవర్గ అభ్యర్థిగా సిహెచ్.వెంకటేష్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి భవాని శంకర్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.

ఉండిలో రెండు సార్లు.. స్వతంత్రులదే విజయం

ప్రధాన పార్టీల అభ్యర్థులను తప్ప స్వతంత్ర అభ్యర్థులు ప్రచారంలో పెద్దగా ఉండరు. అదే స్వతంత్రులే ప్రముఖులైతే కొంత చర్చలో ఉండటం సర్వసాధారణం. ఉండి నియోజకవర్గంలో 1952 నుంచి ఇప్పటి వరకు 16 సార్లు ఎన్నికలు జరిగాయి. ఒక్కసారి మహిళ విజయం సాధించడం, ఆమె కూడా స్వతంత్ర అభ్యర్థి కావడం గమనార్హం.

వారు భార్యాభర్తలు కావడం విశేషం

ప్రజాశక్తి - కాళ్ల

ఈ సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి టిక్కెట్ దక్కకపోవడంతో మాజీ ఎంఎల్ఎ వేటుకూరి వెంకట శివరామరాజు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఆపై తగ్గేదేలే అంటూ కుటుంబ సమేతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయన పోటీలోనే కొనసాగుతారా అనేది ఈ నెల 29 సాయంత్రానికి స్పష్టత రానుంది. ఒకవేళ పోటీలో కొనసాగితే విజయకేతనం ఎగురేసి ముచ్చటగా మూడోసారి ఇండిపెండెంట్ అభ్యర్థి గెలిచినట్లు చరిత్రలో నిలుస్తారా, లేక అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి అభ్యర్థుల్లో ఎవరి గెలుపోటములను ప్రభావితం చేస్తారో వేచిచూడాల్సి ఉంది.



భార్యాభర్తలిద్దరూ స్వతంత్రులుగానే గెలుపు

ఉండిలో రెండుసార్లు ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుపొందారు. ఆ ఇరువురు భార్యాభర్తలు కావడం విశేషం. 1967లో కట్రెడ్డి కుసుమేశ్వరరావు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి గోకరాజు రంగరాజుపై 4,397 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆయన ఆకస్మిక మరణంతో 1970లో ఉప ఎన్నిక జరిగింది. ఆ ఎన్నికల్లో కుసుమేశ్వరరావు సతీమణి కట్రెడ్డి ఆండాలమ్మ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి స్వతంత్ర అభ్యర్థి జిఎస్.రాజుపై 30,459 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1970లో జరిగిన ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన కె.ఆండాలమ్మ విజయం సాధించింది. నియోజకవర్గ చరిత్రలో ఆమె ఒక్కరే మహిళా ఎంఎల్ఎగా గెలుపొంది రికార్డు సొంతం చేసుకున్నారు. మరో విశేషం ఏమిటంటే ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలుపొందిన ఆమె సమీప ప్రత్యర్థి జిఎస్.రాజు సైతం స్వతంత్ర అభ్యర్థే కావడం విశేషం.

54 ఏళ్ల తర్వాత బరిలోకి బలమైన ఇండిపెండెంట్ అభ్యర్థి

ఉండి అసెంబ్లీ బరిలోకి సుమారు 54 ఏళ్ల తర్వాత బలమైన అభ్యర్థి వేటుకూరి వెంకట శివరామరాజు స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఈయన 2009, 2014 ఎన్నికల్లో టిడిపి తరపున గెలుపొందారు. 2019 ఎన్నికల్లో నరసాపురం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఈ ఎన్నికల్లో టిడిపి నుంచి ఉండి ఎంఎల్ఎ టిక్కెట్ ఆశించారు. అయితే టిక్కెట్ దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. దీంతో చాలాకాలం తర్వాత ఉండి ఎన్నికల బరిలో బలమైన స్వతంత్ర అభ్యర్థి బరిలోకి దిగినట్లయింది. అయితే పోటీలో కొనసాగుతారో.. లేదో వేచిచూడాలి.

టిడిపి నూజివీడు అభ్యర్థిగా పార్థసారథి

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

పట్టణంలో టిడిపి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి కొలుసు పార్థసారథి నామినేషన్ పత్రాన్ని ఆర్‌డిఒ వై.భవానీశంకర్‌కు బుధవారం అందజేశారు. ముందుగా పట్టణంలో టిడిపి శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి వచ్చిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికలలో టిడిపికి అఖండ మెజార్టీ ఇవ్వాలన్నారు.


నామినేషన్ వేస్తున్న పార్థసారథి

కాంగ్రెస్ నూజివీడు అభ్యర్థిగా కృష్ణ నామినేషన్

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

కాంగ్రెస్ నూజివీడు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థిగా మరీదు కృష్ణ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకూ ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రిటర్నింగ్ అధికారి భవానీ శంకర్‌కు నామినేషన్ పత్రం అందజేశారు.


నామినేషన్ వేస్తున్న కృష్ణ

గుడ్ మార్నింగ్ విత్ విజయరాజు

ప్రజాశక్తి - చింతలపూడి

ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలంటే వైసిపితోనే సాధ్యమని వైసిపి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. కంభం విజయరాజు ఉదయం చింతలపూడి ప్రాంతంలో మార్నింగ్ వాక్ చేస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉదయాన్నే పనులకు వెళ్లే వారి సమస్యలు తెలుసుకున్నారు. టీ షాప్ వద్ద సరదాగా టీ తాగుతూ వారితో ముచ్చటించారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఫ్యాను గుర్తుకే తమ ఓటు వేయాలని కోరారు. తరువాత రేచర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సాయంత్రం ఎర్రగుంటపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ జగ్గవరపు జానకీ రెడ్డి, వైసిపి పట్టణాధ్యక్షులు కొప్పుల నాగు, ఎంపిపి రాంబాబు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న విజయరాజు

స్వతంత్ర అభ్యర్థిగా రవీంద్ర గౌడ్ నామినేషన్

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

దెందులూరు నియోజకవర్గం నుంచి స్వతంత్ర ఎంఎల్ఎ అభ్యర్థిగా మండలంలోని చల్ల చింతలపూడి గ్రామానికి చెందిన నూతి రవీందర్ గౌడ్ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, జెసి బి.లావణ్యవేణికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జై గౌడ సేన సంఘం చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు పరసా మోహన్‌రావు గౌడ్, కామరకోట జై గౌడ సేన సమితి నాయకులు కట్టా శ్రీనివాస్ గౌడ్,ద్వారకాతిరుమల మండల జై గౌడ సేవా సమితి నాయకులు వాకా సాయిరాం గౌడ, యూత్ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - ఏలూరు

ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఉద్యోగీ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి ఎపి ఎన్‌జివోస్ సంఘం జిల్లా అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్, క్యాదర్శి నెరుసు రామారావు తెలిపారు. ఈ మేరకు బుధవారం వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఫారం 12ను జమ చేయడానికి ఈ నెల 26వ తేదీ ఆఖరని, ఎన్నికల విధులకు నిర్దేశింపబడిన సిబ్బంది సంబంధిత రిటర్నింగ్ అధికారులకు ఫారం జమ చేసి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఉద్యోగులందరూ ఏ నియోజ కవర్గంలో ఓటు ఉన్నా పనిచేస్తున్న నియోజకవర్గ ఫెసిలిటేషన్ సెంటర్లోనే ఓటు వేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్లు వేయడానికి వీలుగా ఏర్పాటు చేస్తున్న ఫెసిలిటేషన్ సెంటర్లు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ ఆర్‌ఒ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. మే 5న జరిగే పోస్టల్ బ్యాలెట్‌లో ఉద్యోగులు హాజరయ్యేందుకు వీలుగా స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. ఫారం 12ను జమ చేయడానికి ఎటువంటి సాంకేతిక, మరే ఇతర ఇబ్బందులు ఉన్నా ఎన్‌జిఒ సంఘం కార్యాలయాన్ని, కార్యవర్గ సభ్యులను సంప్రదించాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ఖైదీలు ఓటు వేయవచ్చా..?

దేశంలో ఉన్న ప్రతి పౌరుడుకీ తన ఓటు వినియోగించుకునే హక్కు ఉంది. అలాగే ఖైదీలు కూడా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. వారు పోలింగ్ కేంద్రాలకు వెళ్లాల్సిన పనిలేదు. జైలర్‌కు దరఖాస్తు చేసుకుంటే ఖైదీకి చెందిన నియోజకవర్గం నుంచి బ్యాలెట్ పేపర్‌ను తెప్పించి పోస్టల్ ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తారు. దీనిపై అవగాహన లేక అధిక శాతం మంది ఓటు హక్కు వినియోగించుకోలేకపోతున్నారు.

నోటా 20 శాతం దాటితే ఎన్నికలు రద్దు

నోటా అంటే నన్ ఆఫ్ ది ఎబౌవ్ అని అర్థం. 2009లో సుప్రీంకోర్టు ఎన్నికల అభ్యర్థులను తిరస్కరించే హక్కును కల్పిస్తూ నోటాను ప్రవేశపెట్టింది. 2014వ సంవత్సరం నుంచి నోటాను ఇవిఎంలలో నమోదు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరూ నచ్చకపోతే ఇవిఎం మిషన్‌లో చివరన ఉన్న నోటా ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. పోలైన ఓట్లలో నోటాకు 20 శాతం దాటితే ఆ నియోజకవర్గంలో ఎన్నికలను రద్దు చేస్తారు. మరలా ఎన్నికలను కొంత సమయం తర్వాత నిర్వహిస్తారు. ఇప్పటి వరకూ నోటా 20 శాతం దాటిన సందర్భాలు దేశవ్యాప్తంగా ఎక్కడా చోటు చేసుకోలేదు.

వైసిపి గెలుపు ఖాయం

నత్తా రామేశ్వరంలో శ్రీరంగనాథరాజు ప్రచారం

ప్రజాశక్తి - పెనుమంట్ర

వైసిపి గెలుపును ప్రజలు మనసారా కోరుకుంటున్నారని మాజీ మంత్రి, వైసిపి ఆచంట ఎంఎల్ఎ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని నత్తా రామేశ్వరంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లపాటు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన కొనసాగించారని తెలిపారు. నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో సంక్షేమ తాలూకా సొమ్మును జమ చేశారన్నారు. వైసిపి విజయానికి ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే శ్రీరామరక్షగా నిలుస్తాయన్నారు. ప్రతిపక్షాలు అధికారం చేపట్టేందుకు కూటమిగా ఏర్పడి ఎన్నో కుయుక్తులు పన్నుతున్నాయని, ఈ ఎన్నికల్లో కూటమి విఫలమవ్వడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్, ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలారెడ్డి, ఎంపిపి కర్రి వాసు రెడ్డి, సర్పంచి తమనపూడి అయ్యప్ప రెడ్డి పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న శ్రీరంగనాథరాజు

9 నామినేషన్లు దాఖలు : ఆర్‌ఒ లావణ్యవేణి

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గానికి ఆరో రోజు బుధవారం ఏడుగురు అభ్యర్థులు 9 నామినేషన్లు దాఖలు చేసినట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి తెలిపారు. వైసిపి తరుపున ఇద్దరు అభ్యర్థులు రామచంద్రరావు కొఠారు రెండు సెట్లు, అబ్బయ్యచౌదరి కొఠారు రెండు సెట్లు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆలపాటి నరసింహ మూర్తి ఒక నామినేషన్, స్వతంత్ర అభ్యర్థులుగా నూతి రవీంద్ర ఒక సెట్టు, నూతి నాగరాజు ఒక సెట్టు, పచ్చిగోళ్ల జాన్ ధర్మరాజు ఒక సెట్టు, చెరుకూరి శ్రీరామ్ కుమార్ ఒక సెట్టు దాఖలు చేసినట్లు తెలిపారు. ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు దాఖలైన నామినేషన్లను 26న అభ్యర్థుల సమక్షంలో పరిశీలించనున్నట్లు తెలిపారు.

చింతలపూడి: నియోజకవర్గంలో బుధవారం ఆరు నామినేషన్లు వేసినట్లు ఎన్నికల అధికారి అద్దయ్య తెలిపారు. కాంగ్రెస్ నుంచి ఉన్నమట్ల ఎలిజా, ఇండిపెండెంట్ అభ్యర్థులు టి.శ్రీనివాసరావు, వెంప దుర్గ, కలపల ప్రసాద్, టిడిపి నుండి సొంగా రోషన్ కుమార్, సొంగ ఇస్సాక్, రాజ్ ఇండిపెండెంట్‌గా నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు.

నరసాపురం : నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గానికిగాను బుధవారం ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని ఆర్‌ఒ, ఆర్‌డిఒ ఎం.అచ్యుత అంబరీష్ తెలిపారు. బిఎస్‌పి నుంచి బందెల రాజేంద్రప్రసాద్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున కానూరి ఉదయ భాస్కర కృష్ణప్రసాద్, భారత చైతన్య యువజన పార్టీ తరపున ఆకుల వెంకట స్వామి, జై భీమ్‌రావ్ భారత్ పార్టీ తరపున పోతురాజు యాకోబు, స్వతంత్ర అభ్యర్థిగా కంచన రమేష్ నాయుడు నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు.

ఏలూరు అర్బన్ : ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గానికి బుధవారం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. యువతరం పార్టీకి చెందిన గుగ్గులోతు బాబు, భారత చైతన్య యువజన పార్టీకి చెందిన భైరబోయిన మాల్యాద్రి, బిఎస్‌పి అభ్యర్థి నిట్ట అఖిల ధరణి పాల్, పిరమిడ్ పార్టీ అభ్యర్థి గొడుగుపాటి వీర రాఘవులు, టిడిపి అభ్యర్థి పుట్టా మహేష్‌కుమార్ ఒక్కో సెట్టు తరుపున రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు నామినేషన్లు దాఖలు చేశారు.

వైసిపి పాలకొల్లు అభ్యర్థిగా గోపి నామినేషన్

ప్రజాశక్తి - పాలకొల్లు

వైసిపి పాలకొల్లు ఎంఎల్ఎ అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపీ) మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా పూలపల్లి వైజంక్షన్ నుంచి భారీ ఊరేగింపుగా దేశాలమ్మ గుడి లాకులు గాంధీ బొమ్మల సెంటర్ మీదుగా వెళ్లి నామినేషన్ వేశారు. అలాగే వైసిపి పాలకొల్లు అసెంబ్లీ అభ్యర్థిగా గుడాల మంగ తాయారు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆర్‌ఒకు అందజేశారు. అలాగే బిఎస్‌పి తరుపున కొల్లాబత్తుల ఏలియా రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థి తమ్మా అనంత నాగ భూషణం నామినేషన్ దాఖలు చేశారు.

నామినేషన్ ప్రక్రియలో స్క్రూట్నీ కీలకం

ప్రజాశక్తి - ఆచంట

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎన్నికల ఖర్చుకు సంబంధించి ఖాతాలు నిర్వహించే విధానంపై పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరించామని రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు అన్నారు. వివిధ పొలిటికల్ పార్టీలతో స్టాండింగ్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఖర్చు కోసం ప్రతి అభ్యర్థీ విడివిడిగా బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలన్నారు. అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన దగ్గర నుంచి ఎన్నికల ఖర్చుకు సంబంధించి ఎన్నికల ఖర్చు రిజిస్టర్‌ను విధిగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ రిజిస్టర్‌లో మూడు భాగాలు ఉంటాయని, ఏలో రోజువారీ ఖర్చులకు సంబంధించి వివరాలు, పార్ట్ బిలో క్యాష్ రిజిస్టర్, పార్ట్ సి లో బ్యాంక్ రిజిస్టర్ నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థి తరపున అదనపు ఎక్స్పెండిచర్ ఏజెంట్‌ను నియమించాలని కోరారు. నియోజకవర్గంలో 86 మందిని హోమ్ ఓటింగ్‌కు గుర్తించామని తెలిపారు. మే రెండో తేదీ నుంచి హోమ్ ఓటింగ్ ఉంటుందని తెలిపారు. 17 ఇవిఎంల వివరాలను రాజకీయ పార్టీలకు అందజేస్తామన్నారు. ఈనెల 26న ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ స్క్రూట్నీ ఉంటుందని, అభ్యర్థి ఒక ప్రతిపాదనకు ఎలక్షన్ ఏజెంట్ చేసే విధానాన్ని తెలియజేశామన్నారు. అసెంబ్లీ అభ్యర్థులు రూ.40 లక్షల ఖర్చు దాటితే అనర్హత పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపతినీడి రామ్మోహన్, కర్రి వెంకట నారాయణ రెడ్డి, ఎంపిడిఒలు నరసింహ ప్రసాద్, పద్మజ శ్రీనివాస్ దొర, సుహాసిని పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌ఒ స్వామినాయుడు



ప్రచారంలో మాట్లాడుతున్న పివిఎల్

ఉండి మండలంలో పివిఎల్ ప్రచారం

ప్రజాశక్తి - ఉండి

వైసిపి మేనిఫెస్టోలో ఇంకా ఏమైనా ఆసక్తికర పథకాలు ఉన్నాయేమోనని రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని వైసిపి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి పివిఎల్ నరసింహరాజు అన్నారు. బుధవారం మండలంలోని అర్తమూరు, చెరుకువాడ, కలిసిపూడి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పివిఎల్ మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేశారన్నారు. అబద్ధపు హామీలతో చంద్రబాబు నాయుడు అమలు కానీ హామీలిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఉండి నియోజకవర్గంలో ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన ఈసారి వైసిపి జెండా పాతడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెన్మెత్స ఆంజనేయరాజు, చెరుకువాడ సర్పంచి కొండవీటి సాంబశివరావు, కలిసిపూడి సర్పంచి కేశబోయిన జానకి శ్రీనివాస్, యండగండి సర్పంచి గోగులమండ చిన్న కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న సూర్యకుమారి

తిల్లపూడిలో సూర్యకుమారి ప్రచారం

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

పాలకొల్లు నియోజకవర్గంలో రైతులకు కష్ట కాలంలో అండగా నిలిచింది ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు మాత్రమేనని ఆయన సతీమణి నిమ్మల సూర్యకుమారి తెలిపారు. మండలంలోని తిల్లపూడి గ్రామంలో బుధవారం ఆమె టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంఎల్ఎ రామానాయుడుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రకృతి వైపరీత్యాలతో పాటు సాగునీరు, ధాన్యం అమ్మకంలో ఇబ్బందులు తలెత్తినప్పుడు నిమ్మల స్పందించి పరిష్కార దిశగా రైతుకు అండగా నిలిచేవారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కామిశెట్టి అయ్యప్ప నాయుడు, ఇంటి శ్రీరాముడు, నీలం నారాయణమూర్తి, బోడపాటి కాశీ విశ్వనాథం, దిడ్ల రామాంజనేయులు నడపన నరసింహస్వామి, బొప్పనపల్లి రంగారావు, బళ్ల శ్రీనివాసు పాల్గొన్నారు.

జిల్లా ప్రత్యేక పోలీస్ అబ్జర్వర్‌గా శ్రీధర్

ప్రజాశక్తి - ఏలూరు

ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లా ప్రత్యేక పోలీస్ అబ్జర్వర్‌గా నియమితులైన కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఐపిఎస్ అధికారి పి.శ్రీధర్ బుధవారం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ను ఏలూరు కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను కలెక్టర్‌ను శ్రీధర్ అడిగి తెలుసుకున్నారు. అక్రమ మద్యం నియంత్రణ, రాజకీయ పార్టీలు ప్రజలను ప్రలోభపర్చకుండా పటిష్టమైన చర్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ ఆయనకు సూచించారు.

తెలంగాణ ఇంటర్‌లో జిల్లా విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - ఏలూరు

విద్యార్థి సుష్మా

తెలంగాణ రాష్ట్రం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఏలూరు జిల్లా నిడమర్రు మండలం అడవికొలను గ్రామానికి చెందిన విద్యార్థి నిమ్మల సుష్మా ఉత్తమ ప్రతిభ ప్రదర్శించింది. హైదరాబాద్‌లోని నారాయణ ఐఎఎస్ అకాడమీ కాలేజీలో ఇంటర్ హెచ్‌పిజి గ్రూప్‌లో మొదటి, రెండో ఏడాది కలిపి మొత్తం వెయ్యి మార్కులకుగాను 984 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలిచినట్లు విద్యార్థిని తండ్రి జయప్రకాష్‌నారాయణ తెలిపారు. ఐఎఎస్ లక్ష్యంగా సుష్మా హైదరాబాద్‌లోని నారాయణ ఐఎఎస్ అకాడమీలోని ఇంటర్ కోర్సులో చేరింది. ఐఎఎస్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థిని సుష్మా ఇంటర్‌లో మంచి మార్కులు సాధించడంపై కుటుంబసభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సుష్మా తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా, తల్లి ఎల్ఐసి ఏజెంట్‌గా పని చేస్తున్నారు.

కులాలను రెచ్చగొట్టేలా పవన్ ప్రసంగం

ప్రజాశక్తి - నరసాపురం

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కులాల గురించి మాట్లాడనని చెబుతూనే కులాలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగిస్తారని ప్రముఖ హాస్య నటుడు జోగి బ్రదర్ అన్నారు. మండలంలోని సీతారామపురం సౌత్ గ్రామంలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి ముదునూరి ప్రసాద్‌రాజు, ఎంపీ అభ్యర్థి గూడూరు ఉమాబాల గెలుపుకోసం గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా మళ్లీ అధికారంలోకి వచ్చేది వైసిపినే అన్నారు. ఐదేళ్లలో జగన్ చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు బాగా నచ్చిందన్నారు అందుకే మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోగి బ్రదర్ చెప్పారు.

హాస్యనటుడు జోగినాయుడు



మాట్లాడుతున్న హాస్య నటుడు జోగి నాయుడు

అభివృద్ధి చూసి వైసిపిలో చేరికలు : చెరుకువాడ

ప్రజాశక్తి - ఆచంట

మాట్లాడుతున్న చెరుకువాడ శ్రీరంగనాథరాజు

వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఇతర పార్టీ నేతలు, కార్యకర్తలు ఆకర్షితులై వైసిపిలో చేరుతున్నారని వైసిపి ఆచంట ఎంఎల్ఎ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం పెనుగొండ మండలం నడిపూడి గ్రామం మిద్దేవారిపాలెం కాలనీవాసులు ఆ కాలనీలో పలు అభివృద్ధి పనులకు సహకరించినందుకు గాను తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో రంగనాథరాజు ఆధ్వర్యంలో వైసిపి కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, వైసిపి ఉన్న ప్రజాబలాన్ని ఢీ కొట్టడం ప్రతిపక్ష పార్టీలకు సాధ్యమయ్యే పని కాదన్నారు. అందుకే మొత్తం పార్టీలన్నీ మూకుమ్మడిగా దాడికి సిద్ధమవుతున్నాయన్నారు. ప్రజా బలాన్ని చూసి భయపడిన ప్రతిపక్ష పార్టీల నాయకులు ఒంటరిగా పోటీ పడలేక మూకుమ్మడిగా పోటీకి వచ్చాయని విమర్శించారు. పార్టీలో చేరిన వారిలో రొక్కల విజయగాంధీ, రాపాక రాంబాబు, నేలపాటి తాతారావు, చిల్లి అబ్రహం, పెరుమాళ్ల ప్రభుదాసు, చోడగిరి జాన ప్రసాద్, చిల్లా రామారావు, నేలపాటి మధుబాబు తదితరులు ఉన్నారు.

రాజ్యలక్ష్మి నామినేషన్‌కు తరలిన వైసిపి శ్రేణులు

ప్రజాశక్తి - టి.నరసాపురం

వైసిపి పోలవరం ఎంఎల్ఎ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి నామినేషన్ కార్యక్రమానికి బుధవారం మండలంలోని పలు గ్రామాల నుండి వైసిపి నాయకులు బుధవారం భారీసంఖ్యలో తరళివెళ్లారని జెడ్‌పిటిసి సామంతపూడి బాల సూర్య నారాయణరాజు తెలిపారు. బుట్టాయగూడెం మండలంలోని కెఆర్‌పురంలో ఐటిడిఎ కార్యాలయం వద్ద జరిగిన తెల్లం రాజ్యలక్ష్మి నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని బంధంచర్ల, కేతవరం, టి.నరసాపురం, పుట్రేపు, కృష్ణాపురం, బొర్రంపాలెం తదితర గ్రామాల నుంచి ద్విచక్ర వాహనాలు, కార్లు ఆటోలపై తరలివెళ్లినట్లు తెలిపారు.

ఏడుగురు వాలంటీర్లు రాజీనామా

నరసాపురం: మండలంలో వివిధ సచివాలయాలకు చెందిన ఏడుగురు వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ ఎంవి.రమణారావు తెలిపారు. పలు వ్యక్తిగత కారణాలు రీత్యా వీరు రాజీనామా చేసినట్లు ఆయన చెప్పారు.

ఎన్నికల సన్నద్ధతను పరిశీలించిన కృష్ణకాంత్

ఏలూరు: ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం, దెందులూరు, ఏలూరు, ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ ఎన్నికల పరిశీలకులు కృష్ణకాంత్ పాఠక్ ఆయా నియోజకవర్గాల్లో ఎన్నికల సన్నద్దతను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏమైనా ఫిర్యాదులు లేదా సూచనలను నేరుగా తనకు సమర్పించొచ్చని ఆయన తెలిపారు. కలెక్టరేట్‌కు సమీపంలోని ఏలూరు రెవెన్యూ అతిథి గృహంలో ఎవరైనా ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను తెలియజేసేందుకు అవసరమైనప్పుడు వారిని కలుసుకోవచ్చని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించి ఉల్లంఘనలు, ఇతర ఫిర్యాదులు ఉంటేఉదయం 11.30 గంటలకు ముందు, సాయంత్రం ఐదు గంటల తర్వాత కలుసుకోవచ్చని తెలిపారు. ఏదైనా ఫిర్యాదు ఉంటే 9154690388 నెంబర్‌కు ఫోన్ ద్వారా కూడా తెలిపి వివరాలను సమర్పించొచ్చన్నారు. ప్రజలు ఎన్నికల సంబంధిత ఫిర్యాదులను హెల్ప్‌డెస్క్, సి-విజిల్ ద్వారా కూడా తెలియజేయవచ్చునని తెలిపారు.

ఆకివీడులో రఘురామకృష్ణంరాజు తనయుడి ప్రచారం

ప్రజాశక్తి - ఆకివీడు

ఆకివీడులో టిడిపి ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి కనుమూరి రఘు రామ కృష్ణంరాజు తనయుడు భరత్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక వెలమపేట రామాలయంలో పూజలు నిర్వహించి అనంతరం ప్రచారం చేశారు. రఘు రామ కృష్ణంరాజును గెలిపించి పార్టీకి విజయం చేకూర్చాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఆశించిన ఫలితాలు దక్కుతాయన్నారు. అనంతరం మోటార్ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ వేలంపేట రామాలయం నుంచి బయలుదేరి శాంతినగర్, దుంపగడప, సిద్ధాపురం రోడ్డు మీదుగా ముస్లింవీధి దాటి మెయిన్ రోడ్డు గుండా ముందుకు సాగింది. పట్టణంల 10 వార్డుల్లో సాగింది. కార్యక్రమంలో టిడిపి నాయకులు మోటుపల్లి రామవరప్రసాద్, గుంట్ల గణపతి, కొల్లి వెంకన్న బాబు, నౌకోట్ల రామారావు, బొల్ల వెంకట్రావు, గంధం ఉమా సత్యనారాయణ, బిజెపి నాయకులు, కట్టేటి ఏడుకొండలు, చిట్టిబాబు, జనసేన నాయకులు గవర లక్ష్మి, అనిల్, బాబి పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న భరత్

ఖర్చుపై నిఘా ఏదీ..!

(మొదటి పేజీ నుంచి)

చెబుతున్న మాటలు కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమవుతున్నాయి. ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికల క్రతువు సాగాలంటే విచ్చలవిడిగా సాగుతున్న ఖర్చును నిరోధించాల్సి ఉంది. రెండు జిల్లాల్లోనూ ఎక్కడా అటువంటి చర్యలు కన్పించడం లేదు. అభ్యర్థులు చేస్తున్న ఖర్చును ఏ విధంగా లెక్కిస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. బహిరంగంగా అభ్యర్థులు చేస్తున్న ఖర్చు అధికారులకు ఎందుకు కనిపించడంలేదో వారికే తెలియాలి.

ఓటుకు నోటు పంపిణీకి ఏర్పాట్లు

ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఇప్పటి వరకూ అభ్యర్థులు రూ.కోట్లలో ఖర్చు చేసిన పరిస్థితి ఉంది. ఇక అసలు ఘట్టానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఎన్నికల ముందు రోజు ఓటుకు నోటు కింద రూ.వెయ్యి నుంచి రూ.రెండు వేలు వరకూ పంపిణీ చేసేందుకు రెడీ అవుతున్నారు. దీనిపై ఎన్నికల అధికారుల నిఘా ఏవిధంగా ఉంటుందో వేచిచూడాలి. ఎంఎల్ఎ అభ్యర్థి ఖర్చు రూ.40 లక్షలుండగా, అభ్యర్థులు చేసే ఖర్చు రూ.40 కోట్లకుపైనే ఉంటుంది. ఎంపీ అభ్యర్థికి రూ.95 లక్షలు ఖర్చు చేయాల్సి ఉండగా రూ.వంద కోట్లు ఖర్చుపెడుతున్న పరిస్థితి కన్పిస్తోంది. అధికారులకు ఇవి ఎందుకు కన్పించడం లేదో వారే చెప్పాల్సి ఉంది. ఎన్నికల ఖర్చును అధికారులు ఏవిధంగా లెక్కిస్తున్నారో.. నిఘా వ్యవస్థ పనితీరు ఏవిధంగా ఉందో ఒకసారి జనానికి చెబితే బాగుంటుంది. ఎన్నికల ఖర్చుపై అధికారుల పారదర్శకతతో వ్యవహరించినప్పుడే ఎన్నికలు స్వేచ్ఛగా జరిగే అవకాశం ఉంటుంది. లేకపోతే ఓటర్లను ప్రలోభపెట్టి ఓట్లు వేయించుకునే దుస్థితి కొనసాగనుంది.

కలలను చిదిమేసిన రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ నుంచి)

వెంట తీసుకెళ్లారు. ఈ నలుగురు మంగళవారం రాత్రి చెన్నయ్ నుండి కారులో ఏలూరు నగరానికి తిరుగు ప్రయాణమయ్యారు. వీరి కారు నెల్లూరు జిల్లా కావలి సమీపంలోకి చేరుకునే సరికి ముందు వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో మరో లారీని ఢీకొంది. ఈ ఘటనలో సిరి, కళ్యాణి, వంగల కుమార్ అక్కడికక్కడే మృతి చెందారు. కుమారి, కారు డ్రైవర్ తీవ్ర గాయాలతో అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కావలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు పట్టుదల, క్రమశిక్షణే పునాది

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పట్టుదల, దీక్ష, క్రమశిక్షణ, వినయ విధేయతలు విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని డిఇఒ ఆర్.వెంకటరమణ అన్నారు. పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పిఎస్ఎం బాలికల హైస్కూలులో అరసవల్లి ఈశ్వరమ్మ వెంకటచారీ ఛారిటబుల్ ట్రస్ట్, శ్రీవిజ్ఞానవేదిక, రవిశంకర్ యోగా సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఒ వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులంతా మధ్య తరగతి, పేదవారేనన్నారు.


డిఇఒ ఆర్.వెంకటరమణతో విద్యార్థులు

దశాబ్దకాలంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అరసవల్లి ట్రస్ట్, శ్రీవిజ్ఞానవేదిక అందిస్తున్న సేవలు అద్వితీయమన్నారు. ఎస్‌టిఐ అల్లూరి రవివర్మ, డివైఇఒ కె.శ్రీరాములు మాట్లాడుతూ ప్రతిభ కనబర్చిన విద్యార్థుల ఉన్నత విద్యకు అందరూ ప్రోత్సహించాలన్నారు. నిర్వాహకులు అరసవల్లి సుబ్రహ్మణ్యం, చెరుకువాడ రంగసాయి, కలిగొట్ల గోపాల్‌శర్మ మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో భీమవరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 530 నుంచి 582 మార్కులు సాధించిన 54 మందిని అభినందించి సత్కరించామన్నారు. దీనిలో మండల స్థాయిలో అధిక మార్కులు సాధించిన వారిని కూడా సత్కరించామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఆయా హైస్కూల్ హెచ్ఎంలు సుధారాణి, పిబి.శ్రీనివాస్, పి.రాజబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డుపై నిలిచిపోయిన వాహనాలు

మార్టేరులో ట్రాఫిక్ జామ్

ప్రజాశక్తి - పెనుమంట్ర

నాలుగు రోడ్ల కూడలిగా ఉన్న మార్టేరులో బుధవారం మధ్యాహ్నం భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. తాడేపల్లిగూడెం-కోడేరు రోడ్డులో భారీ వాహనాలు ఒకేసారి వెళ్లడంతో ఈ ఇబ్బంది ఎదురైందని స్థానికులు తెలిపారు. ఎండలు అధికంగా ఉండడం వల్ల చిన్నా, పెద్దా వాహనాలు మధ్యాహ్నం మూడు దాటితే గానీ రోడ్డు మీదకు రావడం లేదు. దీంతో ఒకేసారి వాహనాలు రోడ్డు ఎక్కడంతో ఇరుకుగా ఉండే తాడేపల్లిగూడెం రోడ్డులో తరుచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

'పెన్షనర్లనూ ఇబ్బందులకు గురి చేస్తున్న వైసిపి'

ప్రజాశక్తి - నరసాపురం

వైసిపి ప్రభుత్వం పెన్షనర్లను కూడా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ నాయకులు అన్నారు. జనసేన నేత గుగ్గిలపు మురళి గృహంలో మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, జనసేన ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ నాయకులు బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎసి మాజీ ఛైర్మన్, ఎపిఎన్‌జిఒ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జి.పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఒకటో తేదీన పెన్షన్ రాక టెన్షన్ పడుతూ పదో తేదీ నుంచి 20వ తేదీ వరకూ ఎదురుచూస్తూ పెన్షనర్లు పెన్షన్ వస్తే చాలు అనే స్థాయికి వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జి.చౌదరి, సిహెచ్.సుభాష్ చంద్రబోస్, పి.గురవయ్య పాల్గొన్నారు.

'యువతను మోసగించిన వైసిపికి గుణపాఠం చెప్పాలి'

ప్రజాశక్తి - ఉండి

యువతను మోసం చేసిన వైసిపికి తగిన గుణపాఠం చెప్పాలని భారతీయ జన సంఘ్ ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి ముదుండి రవివర్మ అన్నారు. ఉండి తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం నామినేషన్ వేసిన అనంతరం రవివర్మ మాట్లాడారు. నిరుద్యోగ యువతకు ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి యువతను మోసం చేశారన్నారు. యువత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన మోసాన్ని గ్రహించి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. తాను ఎంఎల్ఎగా విజయం సాధిస్తే యువత తరపున అసెంబ్లీలో పోరాడుతానని చెప్పారు.

పితానిని గెలిపించాలని కార్యకర్తల ప్రచారం

ప్రజాశక్తి - పెనుగొండ

టిడిపి ఆచంట ఎంఎల్ఎ అభ్యర్థి పితాని సత్యనారాయణను గెలిపించాలని ఆ పార్టీ కార్యకర్తలు పెనుగొండలోని జువ్వాదివారివీధి, కంభాలవారి వీధి, జడ్డువారివీధుల్లో బుధవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో పితాని సత్యనారాయణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేండ్ర రాము, కటికి రెడ్డి నానాజీ, గుర్రాల శ్రీనివాసరావు, రొక్కాల సురేష్, కొండవీటి శ్రీనివాసరావు, నక్కా శాస్త్రి, మద్దింశెట్టి వెంకటేష్, బండారు కృష్ణ, పోడూరి సత్యనారయణ, కంభాల ఆదినారయణ పాల్గొన్నారు.

బిజెపి పొత్తు, తొత్తు పార్టీలను ఓడించాలి

కాంగ్రెస్ ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి గోపాలరామకృష్ణంరాజు

ప్రజాశక్తి - ఉండి


ప్రచారంలో గోపాలకృష్ణంరాజు

బిజెపితో పొత్తులో ఉన్న, బయట నుంచి తొత్తుగా వ్యవహరిస్తున్న పార్టీలను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని కాంగ్రెస్ ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశ్న వెంకటగోపాలకృష్ణంరాజు అన్నారు. ఉండిలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిజెపి వ్యవహరిస్తున్న ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించకుండా బిజెపితో పొత్తు కోసం తహతహలాడిన టిడిపి, జనసేన పార్టీలను బయట నుంచి మద్దతు తెలుపుతూ బిజెపి విధానాలను రాష్ట్రంలో అమలు చేస్తున్న వైసిపిని వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధ్యమవుతుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కలుగుతుందని, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ జరగదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని గంజాయి మత్తులో ముంచిన వైసిపి

టిడిపి తణుకు ఎంఎల్ఎ అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ


ప్రచారంలో ఆరిమిల్లి రాధాకృష్ణ

ప్రజాశక్తి - తణుకు రూరల్

రాష్ట్రాన్ని వైసిపి పూర్తిగా గంజాయి మత్తులో ముంచేసిందని టిడిపి తణుకు ఎంఎల్ఎ అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ విమర్శించారు. పట్టణంలోని 31వ వార్డులో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ అక్రమ సంపాదన కోసం యువత ఆరోగ్యాన్ని పణంగా పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి పాలనలో అరాచకం రాజ్యమేలుతోందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌కు తగినట్లుగానే వైసిపి నేతలు ప్రవరిస్తున్నారన్నారు. తణుక పట్టణంలో గంజాయి వ్యాపారం మాఫీయాగా మారిందని, పెద్ద సంఖ్యలో యువత చనిపోతున్నారన్నారు. దీనిని పట్టించుకోకుండా ఎంఎల్ఎ కారుమూరి నాగేశ్వరరావుకు నిద్ర నటిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో టిడిపి కూటమి అధికారంలోకి వస్తుందని, గంజాయి మాఫియాను ఉక్కుపాదంతో అణిచి వేస్తామని తెలిపారు. యువత భవిష్యత్తు కోసం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి శివ, సిరిమల్లె సాంబశివరావు, జైనుల బ్రహ్మారావు, కొమ్మిరెడ్డి శ్రీనివాస్, సత్తిపండు, సీమల ప్రసాద్, గణపతి శర్మ, బొద్దాల రాజీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నరసాపురం నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

ప్రజాశక్తి - నరసాపురం

అందరి సహకారంతో నరసాపురం నియోజకవర్గాన్ని అన్ని అవకాశాలను ఉపయోగించుకుని అభివృద్ధి చేశానని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. 36వ రోజు బుధవారం మండలంలోని సీతారామపురం సౌత్ గ్రామంలో ప్రజ ఆశీర్వాద ఎన్నికల ప్రచారంలో ముదునూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, ప్రాంత, వర్గ పార్టీ తారతమ్యం లేకుండా అన్ని తరగతుల వారికి అండగా ఉంటూ సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో దొంగ మురళీకృష్ణ, పులపర్తి ప్రతాప్, సిహెచ్.ప్రసాదరాజు పాల్గొన్నారు.

అనేక ఏళ్లుగా మూలన పడిన మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను రూ.2 కోట్లతో ఆడిటోరియంగా మర్చి అభివృద్ధి చేశామని ముదునూరి ప్రసాదరాజు సతీమణి శారదవాణి అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో ప్రజ ఆశీర్వాద ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పని చేస్తున్న తన భర్తను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కామన బుజ్జి పాల్గొన్నారు.


ప్రచారంలో ముదునూరి ప్రసాదరాజు

మొగల్తూరు : వైసిపి పాలనలోని రాష్ట్రం అభివృద్ధి చెందిందని ముదునూరి ప్రసాదరాజు తనయుడు కృకృష్ణంరాజు అన్నారు. ముత్యాలపల్లి, మోడీ గ్రామాల్లో ప్రజ ఆశీర్వాద కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి వైసిపి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ ప్రచారంలో కడలి మాణిక్యాలరావు, ఏసు, రేవు రాంబాబు, కోడెల్లి వెంకటరావు పాల్గొన్నారు.

అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపండి : బొలిశెట్టి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం


ప్రచారంలో బొలిశెట్టి శ్రీనివాస్

సంక్షేమ ముసుగులో ఎస్‌సి, బిసి కార్పొరేషన్ల రుణాలను దారి మళ్లించి అవినీతి సామ్రాజ్యాన్ని నెల కొల్పుకున్న వైసిపి ప్రభుత్వాన్ని సాగ నంపాలని జనసేన తాడేపల్లిగూడెం ఎంఎల్ఎ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం తాడేపల్లిగూడెంలోని 13వ వార్డు శివాలయం రోడ్డులో ఆయన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. నా ఎస్‌సిలు, నా బిసిలు అంటూనే దళితులను చంపి ఇంటికి పార్శిల్ చేసిన వారికి కూడా పెట్టుకుతిరుగుతున్న నాయకులు వైఎస్.జగన్ అని, మరోసారి ఆయన మాయమాటలు నమ్మడానికి ఎస్‌సిలు, బిసిలు సిద్ధంగా లేరన్నారు. మున్సిపాలిటీలో కనీస అవసరాలైన తాగునీరు కూడా అందించలేని స్థితిలో పాలన కొనసాగుతుందన్నారన్నారు. ఐదేళ్ల పాలనలో కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేని స్థితిలో ఇక్కడి పరిపాలన కొనసాగుతుందన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి టిడిపి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కలలను దూరం చేసిన ఘనత కొట్టు సత్యనారాయణకు దక్కుతుందన్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడ్డ సత్యనారాయణను ప్రజలు ఇంటికి పంపే సమయం ఆసన్నమైందన్నారు. శివాలయం వీధిలో సమస్యలను బొలిశెట్టి శ్రీనివాస్‌కు స్థానికులు వివరించారు. టిడిపి కూటమి ప్రభుత్వం రాగానే ప్రతి సమస్యను పరిష్కరించి తాడేపల్లిగూడేన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఈతకోట తాతాజీ, పాలూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు వాసుబాబు నామినేషన్

ప్రజాశక్తి - గణపవరం

వైసిపి ఉంగుటూరు ఎంఎల్ఎ అభ్యర్థిగా పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) గురువారం నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సరిపల్లి గ్రామం నుంచి ఉంగుటూరు వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు.

జనసేనలో చేరిక

ప్రజాశక్తి - నరసాపురం

మండలంలోని పసలదీవి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు జనసేన నరసాపురం ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారికి నాయకర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

మొయ్యేరు వద్ద వాహనాల తనిఖీ

రూ.70 వేల నగదు సీజ్

ప్రజాశక్తి - గణపవరం

మండలంలో మొయ్యేరు శివాలయం వద్ద బుధవారం ఎఫ్ఎస్‌టి అధికారులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకొల్లుకు చెందిన ముదునూరి కృష్ణంరాజు తన వాహనంలో ఎటువంటి అనుమతి పత్రాలూ, ఆధారాలు లేని రూ.70 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ నగదును సీజ్ చేసినట్లు ఎఫ్ఎస్‌టి అధికారి లక్ష్మీ సరస్వతి తెలిపారు.

11 మంది తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి

ఏలూరు అర్బన్: స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ తలసేమియా రక్త మార్పిడి కేంద్రంలో 11 మంది తలసేమియా చిన్నారులకు డాక్టర్ పిఎఆర్ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్త మార్పిడి నిర్వహించామని జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ వేసవిలో తలసేమియా రోగులకు హిమోగ్లోబిన్ స్థాయి తగ్గుతుందని, అందువల్ల తరచూ రక్త మార్పిడి చేయించుకోవాల్సి ఉంటుందని అన్నారు. ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి తలసేమియా చిన్నారులను ఆదుకోవాలని కోరారు. తలసేమియా చిన్నారులకు, వారి సహాయకులకు 30 మందికి మానవత, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ సభ్యులు కాకరాల వేణుబాబు మధ్యాహ్నం ఉచిత భోజనాన్ని ఏర్పాటు చేశారని కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి కెబి.సీతారాం, గౌరవ కార్యదర్శి కడియాల కృష్ణారావు, డాక్టర్ స్పందన, మానవత సభ్యులు రత్నాకర్‌రావు పాల్గొన్నారు.

తేమశాతం పేరుతో మిల్లర్ల మోసాలు అరికట్టాలి

ఎపి కౌలురైతుల సంఘం

పాలకొల్లు రూరల్: ధాన్యం కొనుగోలు సమయంలో తేమ, నూకశాతం పేరుతో రైస్‌మిల్లర్లు చేస్తున్న దోపిడీని అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు సమయంలో కౌలురైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, మిల్లర్ల దోపిడీ అరికట్టాలని కరపత్రాలు పంచుతూ మండలంలోని బల్లిపాడు, లంకలకోడేరు, భగ్గేశ్వరం, ఆగర్రు, అగర్తిపాలెం, సగంచెరువు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు సమస్యలపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నామన్నారు. పలువురు రైతులు, కౌలురైతులు మాట్లాడుతూ ధాన్యం రైతుభరోసాల్లో వచ్చిన తేమశాతాన్ని రైస్‌మిల్లర్ల ఆమోదించడం లేదని, తేమశాతం అదనంగా చూపించి వేలాది రూపాయలు కట్టించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ప్రభుత్వం రైతుభరోసాల్లో నిర్ధారించిందే ఫైనల్ అని, ట్రక్ సీటుపై రాసి ఇస్తున్నామని చెబుతోందని అని తాను అడగగా రైతుభరోసా అధికారులు రాసి ఇవ్వడం లేదని తెలిపారన్నారు. తాము రాసి ఇమ్మన్నా మిల్లు దగ్గర వేస్తారని, ఇక్కడ రాయాల్సిన అవసరం లేదని చెబుతున్నారని వాపోతున్నారన్నారు. తక్షణం ఈ దోపిడీని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నూకశాతం పేరుతో మోసం చేస్తే దగ్గరలోని తహశీల్దార్ కార్యాలయానికి తీసుకెళ్లి నిర్ధారించుకోవాలని రైతులకు సూచించారు. మిల్లుల వద్ద ఉన్న కస్టోడియన్ అధికారులు రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కౌలురైతులు బి.దావీదు, వై.నర్సింహమూర్తి, ఇ.పెదకాపు, ఎ.వెంకన్న, ఎస్.శ్యాంబాబు, ఐ.పెద్దిరాజు, ఐ.రమేష్, బి.లాజర్ పాల్గొన్నారు.

భానుడి ప్రతాపానికి మూగజీవాలు విలవిల

ప్రజాశక్తి - నరసాపురం

రాలెత్తిస్తున్న ఎండల తీవ్రతకు మనుషులతోపాటు మూగజీవాలు విలవిల్లాడిపోతున్నాయి. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిప్పుల వర్షం కురుస్తుందా అన్నట్లు పరిస్థితి తయారైంది. దీంతో ప్రజలు బయటకు రావడానికి భయపడిపోతున్నారు. ఇప్పటికే నీటిగుంటలు కూడా ఎండిపోయాయి. బుధవారం పదుల సంఖ్యలో గేదెలు ఎండ వేడిమికి తట్టుకోలేక నరసాపురం పట్టణం శివారు రుస్తుంబాదలోని వేములదీవి ఛానల్‌లో నీటిలో సేద తీరడం కన్పించింది.

కాలువలో సేదతీరుతున్న పశువులు

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

ఇండియా వేదిక బలపర్చిన కాంగ్రెస్ ఏలూరు ఎంపీ అభ్యర్థి, పోలవరం ఎంఎల్ఎ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచార కరపత్రాలను సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యాన బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రగల్భాలు పలుకుతున్న బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేన, నియంతృత్వ పాలన సాగిస్తున్న వైసిపిలను ఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం పోలవరం నియోజవర్గ కన్వీనర్ తెల్లం దుర్గారావు, నేతలు ఉడతా వెంకటేశ్వరరావు, తామా ముత్యాలమ్మ, తెల్లం వెంకటలక్ష్మి, కొవ్వాసి దుర్గారావు పాల్గొన్నారు.

హెచ్ఐవి చిన్నారులకు పౌష్టికాహారం అందజేత

తణుకురూరల్: హెచ్ఐవి సోకిన చిన్నారులకు పౌష్టికాహారం అందించడం అభినందనీయమని తణుకు ఎఆర్‌టి సెంటర్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ పి.రాజారాజేశ్వరి అన్నారు. బుధవారం తణుకు జిల్లా కేంద్ర ఆసుపత్రిలోని ఎఆర్‌టి సెంటర్‌లో హెచ్ఐవి సోకిన చిన్నారులకు ఇషా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బొర్రా మురళీకృష్ణ పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజారాజేశ్వరి మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన చిన్నారులు క్రమంతప్పకుండా మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం అవసరమన్నారు. షేర్ ఇండియా ప్రాజెక్టు ఆఫీసర్ జగదీష్ మాట్లాడుతూ తణుకు సెంటర్‌కు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తూ, అవసరమైన వారికి పౌష్టికాహారం రెండు సంవత్సరాలుగా దాతల నుండి సేకరించి అందించడం అభినందనీయమని సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుంకవల్లి రామకృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్‌టి సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కెఆర్ విద్యార్థుల ప్రతిభ

సైకిల్‌ను ఎలక్ట్రిక్ బైస్కిల్‌గా మార్పు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

స్థానిక ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ ఫైనలియర్ విద్యార్థులు నల్లమిల్లి శ్రీవల్లి, లంకపల్లి లలితాభవాని, పప్పుల జాహ్నవి, పడాల వీరమనోజ్, నట్ల శ్రీకర్ సాధారణ సైకిల్‌ను రూ.15 వేలు వ్యయంతో ఎలక్ట్రిక్ బైస్కిల్‌గా మార్పు చేసి అబ్బురపరుస్తున్నారు. బ్యాటరీని సైకిల్ దొడ్డిపై ఏర్పాటు చేసి, బ్యాక్ వీల్‌కు మోటార్ ఏర్పాటు చేశారు. ఒకసారి ఛార్జింగ్ చేస్తే గంటకు 30 కిలోమీటర్లు దూరం వెళ్లే విధంగా దీన్ని రూపొందించారు. దీనికి అయిన మొత్తం వ్యయం రూ.15 వేలే కావడం విశేషం. స్థానికంగా తిరిగే వాళ్లకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో దీన్ని తీర్చిదిద్దినట్లు రూపకర్తలు వెల్లడించారు. కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఫైనలియర్ విద్యార్థులతో ప్రాజెక్ట్ ఎక్స్‌పో నిర్వహించారు. సుమారు 50 ప్రాజెక్టుల వరకు ఈ ఎక్స్‌పోలో ప్రదర్శించారు. ప్రధానంగా ఫైనలియర్ విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌లో తాము అధ్యయనం చేసిన అంశాలను ప్రాజెక్టు రూపంలో ప్రదర్శించారు. ఎలక్ట్రికల్ వాహనాల వినియోగం బాగా పెరిగిన వైర్‌లెస్ ఛార్జింగ్ ఫర్ ఎలక్ట్రిక్ వెహికల్స్ పేరిట ఒక కొత్త వాహనాన్ని రూపొందించారు. దీనిని జి.దేవిసాయిప్రసన్న, ఎవి.నాగసాయి, జిఎం.తిరుమల, కె.బిందువైష్ణవి, ఎవి.కళాభారతి, బి.సుధాకర్‌రాజు రూపొందించారు. ప్రపంచ దేశాల్లో ప్రధాన రహదారుల అడుగు భాగంలో కాపర్ ఇన్సులేట్ వైర్లతో కేబుల్

సైకిల్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారని, ఆ మార్గం గుండా వెళ్లే వాహనాలు కింద కేబుల్స్ వల్ల ఆటోమేటిక్‌గా ఛార్జింగ్ అయ్యే అవకాశం ఉందని, దానిని ప్రయోగాత్మకంగా విద్యార్థులు ఇక్కడ ప్రదర్శించారు. ఈ విధంగా విద్యార్థులు చేసిన ప్రయోగాలను పరిశీలించిన కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతిరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ మల్టీ డిస్పెనరీ ప్రాజెక్టులు కూడా చేపట్టి భవిష్యత్తు తరాలకు టెక్నాలజీ మరింత చేరువయ్యేలా పరిశోధనలు సాగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇఇఇ విభాగం హెడ్ డాక్టర్ బిఆర్‌కె.వర్మ, ప్రాజెక్ట్ ఎక్స్‌పో కోఆర్డినేటర్ జి.శ్యామ్‌నరేష్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా ఫైనలియర్ విద్యార్థులతో నిర్వహిస్తున్న ప్రాజెక్ట్ ఎక్స్‌పో వల్ల క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో మంచి ఉద్యోగావకాశాలు పొందుతున్నారన్నారు.

నామినేషన్‌కు స్పందనే విజయానికి సంకేతం

టిడిపి ఏలూరు ఎంఎల్ఎ అభ్యర్థి బడేటి చంటి

మాట్లాడుతున్న చంటి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

వైసిపి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతతో, జనం కసితో తన నామినేషన్ కార్యక్రమంలో కదంతొక్కి నైతికంగా మద్దతిచ్చారని, ఇది తన విజయానికి సంకేతమని కూటమి బలపర్చిన టిడిపి ఏలూరు ఎంఎల్ఎ అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధిని కాంక్షిస్తున్న ప్రతిఒక్కరూ వైసిపి ప్రభుత్వంపై ఉన్న కోపం, భావోద్వేగాన్ని వ్యక్తపరుస్తూ కూటమికి జైకొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఏలూరు పవర్‌పేటలోని టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తన నామినేషన్ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు ప్రజలు తరలొచ్చిన తీరు వైసిపి ప్రభుత్వ చర్యలను పరోక్షంగా ఎండగట్టే విధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. మరీ ముఖ్యంగా మండుటెండను సైతం లెక్క చేయకుండా అన్నివర్గాల ప్రజలు, మహిళలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం మే నెల 13న జరిగే పోలింగ్‌లో తన విజయాన్ని ఖరారు చేసిందన్నారు. ర్యాలీలో తనకు సంఘీభావంగా నిలిచి బ్రహ్మరథం పట్టి, జన నీరాజనాలు పలికిన ప్రతిఒక్కరికీ ఈ సందర్భంగా బడేటి చంటి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నగరాధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం, క్లస్టర్ ఇన్‌ఛార్జులు బొరోతు బాలాజీ, గూడవల్లి వాసు, ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, అమరావతి అశోక్, మల్లెపు రాము, రెడ్డి నాగరాజు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'వాణి' 34వ వార్షికోత్సవం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని, ఆ విధంగా అన్ని రంగాల్లోనూ విద్యార్థులను తీర్చిదిద్దడం వాణి పబ్లిక్ స్కూల్ ప్రత్యేకత అని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కైండ్‌నెస్ సొసైటీ అధ్యక్షులు గట్టిం మాణిక్యాలరావు అన్నారు. బుధవారం స్థానిక సుబ్బారావుపేటలోని వాణి పబ్లిక్ స్కూల్ 34వ వార్షికోత్సవ క్రీడా సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యారంగంలో 34 సంవత్సరాలు సుదీర్ఘ ప్రయాణం అభినందనీయమన్నారు. ఈ స్కూల్ పూర్వ విద్యార్థులు శాస్త్రవేత్తలుగా, డాక్టర్లుగా, ప్రొఫెసర్లుగా ఉన్నత స్థానాల్లో ఉండడం స్కూల్ యాజమాన్యానికి గర్వకారణమన్నారు. ఇటీవల విడుదలైన పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో వాణి స్కూల్ విద్యార్థిని ఉప్పు మేఘన రమ్యశ్రీ 591 అత్యధిక మార్కులతో పాటు 14

విద్యార్థులను అభినందిస్తున్న ప్రముఖులు, యాజమాన్యం

మంది 500కు పైగా మార్కులు సాధించడం అభినందనీయమని పేరిచర్ల ఫౌండేషన్ ఛైర్మన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు అన్నారు. వాణి స్కూల్ అధినేత వాణి కృష్ణ మాట్లాడుతూ తమ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించడం వల్లే ఇప్పటికే జాతీయ, రాష్ట్రస్థాయిల్లో క్రికెట్, అథ్లెటిక్స్, చెస్, ఫుట్‌బాల్, స్కేటింగ్, స్విమ్మింగ్ తదితర రంగాల్లో అనేక మెడల్స్ సాధించడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రగతి విద్యాసంస్థల ఛైర్మన్ చంటి మాట్లాడుతూ ఇటువంటి వార్షికోత్సవాలు ఉపాధ్యాయులకు, యాజమాన్యానికి తల్లిదండ్రులకు మధ్య వారధులుగా ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మాణిక్యాలరావు, చంటి, పేరిచర్ల మురళీకృష్ణంరాజులను శాలువాలు కప్పి స్కూల్ యాజమాన్యం సత్కరించింది. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురి ప్రశంసలు అందుకున్నాయి. నర్సరీ విద్యార్థుల మేథో ప్రతిభ ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం క్రీడలు, చదువుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డుగ్రహీత వాణి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.